
క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న మెట్టు శ్రీకాంత్


విద్యార్థులతో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్


బషీర్‌బాగ్‌లో బీజేపీ నేత మోహన్ సింగ్ రాజ్‌పురోహిత్ ఆధ్వర్యంలో..

ఉగ్రవాదంపై ప్రజాగ్రహం

- వెల్లువెత్తుతున్న నిరసనలు
- వాడవాడలా కొవ్వొత్తుల ర్యాలీలు

అబిడ్స్: ఉగ్రదాడికి నిరసనగా రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి ఉగ్రవాదుల దాడులకు వ్యతిరేకంగా రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ మెట్టు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. అనంతరం మెట్టు శ్రీకాంత్ మాట్లాడుతూ.. పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పి తీరుతామని హెచ్చరించారు.

వ్యాపారస్తుల ఆధ్వర్యంలో..

వ్యాపారస్తులు పలు ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు చేపట్టారు. శనివారం పలు వ్యాపార సంఘాల నాయకులు పాకిస్తాన్ ముర్దాబాద్, నినాదాలు చేస్తూ ర్యాలీలు చేపట్టారు.

ఉస్మాన్‌గంజ్‌లో..

ఉస్మాన్‌గంజ్‌లో వ్యాపారస్థులు టెర్రరిస్టులకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. రసాల ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెర్రరిస్టులు ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. తమ దుకాణాలను మూసివేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. పాకిస్తాన్‌కు త్వరలోనే మోదీ ప్రభుత్వం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబులాల్ మాలి, మిలాబ్ కత్రి, సురేష్ మాలి, రమేష్‌కుమార్, రాజ్‌పురోహిత్, శ్రీరామ్ వ్యాస్, కిషోర్‌సింగ్ పురోహిత్ పాల్గొన్నారు.


ఉప్పుగూడలో ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

సుల్తాన్‌బజార్‌లో..

సుల్తాన్‌బజార్: ఉగ్రవాదులను విడిచే ప్రసక్తే లేదని కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అన్నారు. శనివారం పహల్గాం మృతులను స్మరిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పహల్గాంలో 28 మంది హిందూవులను కాల్చి చంపిన ఉగ్రవాదులను మోదీ ప్రభుత్వం విడిచిపెట్టదని, వారికి తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ నికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ శారద, శివకుమార్, అనిల్ యాదవ్, ధనుష్, హర్షవర్ధన్, తనుశ్రీ, విద్యార్థినులు పాల్గొన్నారు.


ఉస్మాన్‌షాహీ ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

ఉప్పుగూడలో..

చాంద్రాయణగుట్ట: పహల్గాంలో మృతులకు సంతాపంగా ఉప్పుగూడ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ప్రతినిధులు శనివారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. తానాజీనగర్ నుంచి ఛత్రినాక వరకు ర్యాలీ నిర్వహించి, ఉగ్రవాదులు, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంఘం అధ్యక్షుడు దాసోజ్ కనకాచారి, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసాచారి, కోశాధికారి బోనాల మధుసూదన్, జల్లిపల్లి లక్ష్మీనారాయణ, షణ్ముక చారి, లక్కుంట్ల శ్రీనివాసాచారి, న్యాయ సలహాదారుడు శివ కుమార్ పాల్గొన్నారు.


నిరసన ప్రదర్శన చేస్తున్న రసాల ట్రేడర్స్


నిజాం కళాశాల వద్ద..మాజీ కార్పొరేటర్ ముఖేష్ సింగ్, బీజేపీ నాయకులు అవినాష్ దేవుడ

నిజాం కళాశాల మైదానం నుంచి..

గన్‌ఫౌండ్రీ: పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని పలు సంఘాల ప్రతినిధులు అన్నారు. శనివారం ట్రేడ్ మర్చంట్, ఇండస్ట్రీయల్ ఆర్గనైజేషన్, 30కి పైగా సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నిజాం కళాశాల మైదానం నుంచి లిబర్టి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తులను ప్రదర్శించారు.


ట్యాంక్‌బండ్ వద్ద..బీఆర్ఎస్ నాయకుడు బిజిలి శ్రీనివాస్


ర్యాలీలో టీపీసీసీ కార్యదర్శి మనిలాల్ షా



నిజాం కళాశాల మైదానం నుంచి ర్యాలీగా వెళ్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు

'పోకల పలుకులు' పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: పోకల చందర్ రచనలు జ్ఞానం కన్న విజ్ఞానాన్ని అందజేస్తాయని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జేడీ ఫౌండేషన్, అవోపాల సంయుక్త ఆధ్వర్యంలో పోకల చందర్ రచించిన 'పోకల పలుకులు'పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ.. ప్రతి మనిషికి జీవితంలోనూ జరుగుతున్న సంఘటనలు, ప్రతిక్షణానికి అర్థాన్ని తెలియజేసేలా ఆయన రచనలు ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ..పోకల చందర్ రచనలు ఎంతో బాగుంటాయని అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, రాష్ట్ర అవోపా ప్రధాన కార్యదర్శి పోలా శ్రీధర్, కందికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కల్వ సుజాత, ఉప్పల శ్రీనివాస్ గుప్తా తదితరులు

ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించాలి


వేం నరేందర్ రెడ్డిని కలిసిన ముదిరాజ్ సంఘాల నేతలు

నాంపల్లి: మత్స్యకారుల సభ్యత్వాల విషయంలో కలహాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు పోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటిస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యలైన బీసీ–డీ నుంచి బీసీ–ఏ లోనికి మార్చడం, రాజకీయ, ఉద్యోగ, ఆర్థికపరమైన విషయాలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌లతో నీలం మధు కలిశారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని హామీ ఇచ్చినట్లు నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. మత్స్యకారులకు సభ్యత్వ నమోదులో పలు సామాజిక వర్గాల మధ్య ఎదురవుతున్న ఇబ్బందులపై స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి నారాయణ, చొప్పరి శంకర్, డీఎల్ పాండు, నీలకంఠం, ప్రభాకర్, గుండ్లపల్లి శ్రీనివాస్, బలరామ్, రమేష్, మద్దెల సంతోష్, గొడుగు శ్రీను, సురేందర్, లక్ష్మణ్, యాదగిరి, శివ పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌లో ఖాతా తెవరడానికి బారులు


గోల్కొండ పోస్ట్ ఆఫీస్ వద్ద బారులు తీరిన ప్రజలు

గోల్కొండ: పోస్టాఫీస్‌లలో సేవింగ్స్ అకౌంట్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా పాస్ బుక్స్‌లో డబ్బులు జమ చేస్తుందని గత కొన్ని రోజులుగా పుకార్లు లేస్తున్నాయి. దీంతో మహిళలు గత వారం రోజులుగా పోస్టాఫీస్‌ల్లో అకౌంట్ తెరవడానికి బారులు తీరుతున్నారు. మాసాబ్ ట్యాంక్, గోల్కొండ తదితర ప్రాంతాల్లోని పోస్టాఫీస్‌ల వద్ద ఉదయం 6 నుంచే మహిళలు బారులు తీరుతున్నారు. కాగా పోస్టాఫీస్‌ల్లో అకౌంట్ ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి నెల ఆర్థిక సహాయం అందిస్తుందని మహిళలు అంటున్నారు.

రాములోరి కల్యాణ తలంబ్రాలు అందజేత

గౌలిపురా: భద్రాచలంలో ఈ నెల 6న జరిగిన సీతారాముల కల్యాణంలో సమర్పించిన తలంబ్రాలను ఆర్టీసీ అధికారులు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కె.వెంకటేశ్ నివాసానికి వెళ్లి అందజేశారు. సీతారాముల కల్యాణానికి వెళ్లలేని భక్తులకు తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఇళ్ల వద్దకే రాములోరి కల్యాణ తలంబ్రాలను అందజేసే కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఫలక్‌నుమా డిపో మార్కెటింగ్ ద్వారా గత నెలలో వెంకటేశ్ రూ.151లు చెల్లించి తలంబ్రాలను బుక్ చేసుకున్నారు. అలా బుక్ చేసుకున్న తలంబ్రాలను ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోకు చెందిన అధికారులు జి.సతీష్ కుమార్, ఎం.సుధాకర్ రావు శనివారం లాల్‌దర్వాజాలోని వెంకటేశ్ నివాసానికి చేరుకొని అందజేశారు.


రాములోరి తలంబ్రాలను అందుకుంటున్న వెంకటేశ్

సెయింట్ ఆన్స్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు

గోల్కొండ: మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో శనివారం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపీ) 2020పై ఒక్కరోజు అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఎన్ఈపీ 2020 మల్టీడిసిప్లినరీ విజన్‌ను అర్థం చేసుకోవడం, లర్నింగ్, క్రాస్ డొమైన్ టీచింగ్‌ల ప్రాముఖ్యతను తెలపడానికి ఈ సదస్సు జరిగింది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండ, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ డాక్టర్ ఏ.విజయరాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు అధ్యాపకుల మేధకు పదును పెడతాయని, బోధన విధానంలో చేసుకోవాల్సిన మార్పులను కూడా స్పష్టం చేస్తాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఏ.మేరీ, ఫ్రాన్సీనా, డాక్టర్ డి.శ్రీకాల పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల పరిశీలన


పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ ఆజం షరీఫ్

చాంద్రాయణగుట్ట: లలితాబాగ్ డివిజన్‌లోని హిందూ శ్మశాన వాటికలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం కార్పొరేటర్ ఆజం షరీఫ్ పరిశీలించారు. చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తన బడ్జెట్ నుంచి కేటాయించిన రూ.1.37 కోట్లతో ప్రహరీ, సీసీ రోడ్డు, మూత్రశాలలు తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను ఆయన శ్మశాన వాటిక కమిటీ అధ్యక్షుడు ఆదాల అశోక్ కుమార్‌తో కలిసి పర్యవేక్షించారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చొరవతో ఈ పనులు సాగుతున్నాయని వారు పేర్కొన్నారు.

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

గోల్కొండ: ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయన టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లంగర్‌హౌస్, జియాగూడ, టోలిచౌకీ తదితర ప్రాంతాల నుంచి తమ తమ సమస్యలతో భారీగా ప్రజలు తరలివచ్చారు. తమ తమ ఫిర్యాదులు, వినతిపత్రాలను ఎమ్మెల్యేకు అందించారు. వచ్చిన ఫిర్యాదులు, వినతిపత్రాలపై ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ నాయకులు హారూన్‌ఫరాన్, రఫత్‌హుస్సేన్, అలీముద్దీన్ తదితరులున్నారు.



ముగిసిన హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్ శిబిరం


వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ కుస్రోబియాబానీ

గోల్కొండ: హజ్ యాత్రకు వెళ్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వక్ఫ్ బోర్డు, హజ్ కమిటీ ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ కుస్రోబియాబానీ అన్నారు. శనివారం గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో హజ్ యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ శిబిరం శనివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోల్కొండ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాకేష్‌కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి.శ్రీనివాస్‌రావు ఆయనకు వ్యాక్సినేషన్ వివరాలను వివరించారు. అనంతరం కుస్రోబియాబానీ మాట్లాడుతూ.. హజ్ యాత్రకు బయలుదేరి వెళ్లే వారికి మరోసారి రాష్ట్ర హజ్ హౌస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబిబ్ జైనులాబిదిన్ ఆబీద్, మోహిన్ ఖాన్ తదితరులున్నారు.

'పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలి'


ఆనంద్ మరిపల్లి

అఫ్జల్‌గంజ్: ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పని పట్టడంలో లౌకికవాదులు నోరు విప్పడం లేదని ఆర్ఎస్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకుడు ఆనంద్ మర్పల్లి పేర్కొన్నారు. భారత్ త్వరలోనే పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెబుతుందన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..ఎన్నో సంవత్సరాలుగా పాకిస్తాన్ ఉగ్రవాదులకు అడ్డగా మారిందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థ దాడులు చేస్తే కొంత మంది పనికట్టుకొని భారత ప్రభుత్వంపై ప్రకటనలు చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భారత్ తల్చుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ పేరు మాయమైపోతుందని ఆనంద్ మరిపల్లి పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరు ఏకమై పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం



గోల్కొండ: తమ పదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు టి.జీవన్‌సింగ్ అన్నారు. శనివారం ఆయన బీఆర్ఎస్ సాధించిన విజయాలు, ఆ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై గుడిమల్కాపూర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తుత్తి హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఛీకొడుతున్నారన్నారు. ఏదేమైనా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.

కొనసాగుతున్న మైనర్ డ్రైవర్ల పట్టివేత

బంజారాహిల్స్: నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాలు ఇచ్చిన వారిపై కూడా కేసులు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు శనివారం జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రితో పాటు జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, ఫిలింనగర్ ప్రాంతాల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు, జరిమానాలు కూడా ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

వ్యవసాయ శాఖలో పదోన్నతులు కల్పించడంపై హర్షం


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారుల సంఘం ఛైర్మన్ కృపాకర్‌రెడ్డి

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలో 9 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యను పరిష్కరించడంపై తెలంగాణ వ్యవసాయ శాఖ అధికారుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. శనివారం ఎల్బీస్టేడియం ఫతే మైదాన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంఘం ఛైర్మన్ బి.కృపాకర్‌రెడ్డి మాట్లాడుతూ..వ్యవసాయ శాఖలో 18 మంది డిప్యూటీ డైరెక్టర్లకు జాయింట్ డైరెక్టర్లుగా, 43 మంది అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్లు డిప్యూటీ డైరెక్టర్లుగా పదోన్నతులు పొందారని తెలిపారు. పదోన్నతులను కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కృపాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శశిధర్‌రెడ్డి, రవీందర్, వీణ, మానస, తులసి రామ్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

చార్మినార్: బీఆర్ఎస్ రజతోత్సవాలకు పాతబస్తీ నుంచి అత్యధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీ నాయకులు, పార్టీ అభిమానులు హాజరుకావాలని మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గం ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ రూపొందించిన రజతోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని..దీనికి రాష్ట్ర ప్రజలు విసిగిపోయారన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని భావిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ విజయం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహ్మద్ సలావుద్దీన్ లోధీ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం జరిగిందన్నారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆజం అలీ, రాధాకృష్ణ, విజయ్‌కుమార్, సైఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి మహమూద్ అలీ, సలావుద్దీన్ లోధి





అలరించిన 'కూచిపూడి నాట్య హేల'

గన్‌ఫౌండ్రీ: సత్యకీర్తి నిత్యదానం కూచిపూడి నృత్య కళాశాల 4వ వార్షికోత్సవ వేడుకలను శనివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'కూచిపూడి నాట్య హేల'అనే శీర్షికతో గణేష వందనం, జతిస్వరం, అన్నమయ్య, త్యాగరాజ కీర్తన వంటి అంశాలపై కళాశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం నాట్య గురువు ప్రొఫెసర్ వనజ ఉదయ్ మాట్లాడుతూ..కళాశాల నుంచి 500 మంది విద్యార్థులు శిక్షణ పూర్తిచేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. సర్టిఫికెట్ డిప్లొమా కోర్సులకు సైతం శిక్షణ ఇవ్వడం ఎంతో మంచి విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు డి.బాలాజీకుమార్, కీర్తన, స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పురస్కార ప్రదానం


కుసుమ భోగరాజుకు పురస్కారాన్ని అందజేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి తదితరులు

గన్‌ఫౌండ్రీ: ఆదర్శ ఫౌండేషన్ 30 వసంతాల ప్రత్యేక సంచికను శనివారం రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు దంపతులకు సర్వీస్ ఐకాన్–సేవామూర్తి పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థికంగా ఎదిగిన కుటుంబం కాకపోయినా సేవా అనే నిస్వార్థమైన ఆయుధంతో వేలాది మందికి సేవ చేయడం అభినందనీయమన్నారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ దామోదర్ గుప్తా, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని పాల్గొన్నారు.

ఎంజీఎస్ నారాయణ మృతి బాధాకరం


ఎంజీఎస్ నారాయణ (ఫైల్)

నాంపల్లి: ప్రముఖ చరిత్రకారుడు ముత్తయిల్ గోవింద శంకర నారాయణ (92) మృతి భారతదేశ చరిత్రకు తీరని లోటని ప్రపంచ చరిత్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ సంచాలకుడు ఆచార్య పెదారపు చెన్నారెడ్డి ఓ ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు. నాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని, ప్రస్తుత కేరళలోని మలబార్ జిల్లా పొన్నాని గ్రామంలో 20 ఆగస్టు 1932లో ఆయన జన్మించారని తెలిపారు. శనివారం కోజికోడ్‌లో తుదిశ్వాస విడిచారని వివరించారు. 1976 నుంచి 1990 వరకు కాలికట్ విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగం శాఖాధిపతిగా పనిచేశారని తెలిపారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రపంచ చరిత్ర కాంగ్రెస్ పక్షాన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

'సంక్షేమం'పై కమిషనర్ సమీక్ష

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ కార్యాలయంలో శనివారం కమిషనర్ శరత్‌చంద్ర అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, చేయూత పెన్షన్‌ల వెరిఫికేషన్‌పై సమీక్షించారు. వెరిఫికేషన్ ఆఫీసర్స్‌కి ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించి అర్హులైన లబ్ధిదారుల జాబితాలను సమర్పించాలని సూచించారు. డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఆర్వో కె.శివకుమార్, ఏఈఈ వి.రాజ్‌కుమార్, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆపరేటర్లు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.